క్లుప్తంగా

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జనగామ/దేవరుప్పుల/రఘునాథపల్లి: వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జనగామ, దేవరుప్పుల, రఘునాథపల్లి తహసీల్దార్లు వెంకన్న, హుస్సేన్, పురం యుగేందర్ అన్నారు. మంగళవారం వారు వేర్వేరుగా తమ కార్యాలయాల్లో మాట్లాడారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్ లేదా తహసీల్దార్ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు నమోదు చేసుకునే సమయంలో ఫారం–18లో వివరాలను పూర్తి చేసి, డిగ్రీ మెమో, ఆధార్ జిరాక్స్, ఓటరు ఐడీ కార్డుతో పాటు గెజిటెడ్‌అధికారితో సంతకం చేసి సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

రఘునాథపల్లి మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదును ముమ్మరం చేశారు. అర్హులైన పట్టభద్రులల వద్దకు చేరుకొని దరఖాస్తులు అందజేసి ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, నాయకులు కావటి భాస్కర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం

నర్మెట: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులైతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కాగా ముఖ్య అతిథిగా హాజరైన నోడల్ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం శామ్యూల్ ఆనంద్, హన్మంతాపురం కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం బత్తుల నరేందర్, ఉపాధ్యాయులు రాణి, శ్రీహరి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

జనగామ రూరల్: మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధన కోసం ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పిడమర్తి రవి ఆధ్వర్యాన తలపెట్టిన చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, నాయకులు యాకయ్య, భిక్షపతి, మహేందర్, రాజు, ప్రవీణ్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో మాక్ జిల్లా పరిషత్ సమావేశం

జనగామ రూరల్: మండలంలోని కేజీబీవీ విద్యార్థులు మంగళవారం ఎస్‌ఓ రాణి ఆధ్వర్యంలో మేడారం జాతర నిర్వహణపై మాక్ జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించారు. జాతరలో 10 విభాగాలు నిర్వహించే ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జాతర కమిటీ మరోసారి వాయిదా



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం పంచాయతీల పరిధిలోని చింతగట్టు సమ్మక్క–సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. ఈనెల 26న వివిధ పార్టీల నాయకులు గద్దెల ప్రాంగణం వద్ద సమావేశమై ఏకాభిప్రాయం రాకపోవడంతో గొడవ జరిగి వాయిదా పడిన విషయం తెలిసిందే. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు పట్టువిడకపోవడంతో కమిటీ విషయమై రోజురోజుకు జాప్యం జరుగుతుంది. కాగా కమిటీల ఎన్నికకు ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కులపెద్దలు మంగళవారం సమావేశమయ్యారు. దీంతో జాతర కమిటీ సమస్య ఒక కొలిక్కి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డికి జాతర కమిటీ చైర్మన్‌గా దాదాపు ఖరారైంది. అయితే కమిటీ వైస్ చైర్మన్లు, వర్కింగ్‌ప్రెసిడెంట్లు, గౌరవ అధ్యక్షులు తదితర కమిటీ విషయంలో తమ పార్టీ వారికే ప్రాధాన్యత ఇవ్వాలని పట్టు పడుతున్నారు. కాంగ్రెస్, సీపీఎం నాయకులు ఒక వర్గంగా, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఒకవర్గంగా ఏకమై వాదనలు చేసుకున్నారు. కమిటీల ఎన్నికలో ఆయా వర్గాలకు చెందిన నాయకుల మధ్యమాటల సయోధ్య కుదరకపోవడంతో మరోసారి వాయిదా వేశారు. అయితే పంతాలు, పట్టింపులకు పోకుండా ఐక్యతతో జాతరను విజయవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో జాతర శాశ్వత గౌరవ అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, సర్పంచ్‌లు జక్కుల పరశురాములు, గూడెల్లి అశోక్, అనూష, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు



జనగామ: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులు



రఘునాథపల్లి: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గాంధీజీ సేవలు మరువలేనివి

జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. మహాత్మాగాంధీ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గాంధీ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తిలో..



జనగామ: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



కొడకండ్లలో..



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

జనగామ రూరల్/కొడకండ్ల/నర్మెట: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలని ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ అశోక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొడకండ్ల, నర్మెట మండల కేంద్రాల్లో జాతీయ కుష్ఠు నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఆరంభంలో గుర్తిస్తే కుష్ఠువ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యాధికారులు రహెమాన్, డేవిడ్, పరశురాములు, వనజాతా, హరికృష్ణ, స్టెల్లా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ పాల్స్'లో అవార్డుల ప్రదానోత్సవం

జనగామ: పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో మంగళవారం 1,500 మంది విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. రెండు రోజుల క్రితం పాఠశాలలో జరిగిన రజతోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు అవార్డులతో సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.మరియజోసఫ్ మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలు విజయవంతంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. ఇందులో సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. పాల్గొన్న యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



అవార్డులు అందుకున్న విద్యార్థులు

సుభాష్‌చంద్రబోస్ విగ్రహం ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో బొడ్రాయి వద్ద ఇన్‌చార్జ్ సర్పంచ్ బూర్ల విష్ణు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ నూతన విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విష్ణు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాత విగ్రహం చిన్నదిగా, శిథిలమై ఉందని, ఆ ప్రదేశంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొంత కాలంగా ప్రణాళిక చేసినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, దాతల సహకారంతో నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విగ్రహదాత మంగు వేదప్రకాష్, ఎండీ.దస్తగిరి, యంజాల ప్రభాకర్, వీటీ శ్రీనివాస్, హేమంత్ రాజ్, గోరంటల యాదగిరి, నీల వెంకటేశ్వర్లు, రాపర్తి సుధాకర్ పాల్గొన్నారు.

ఉదయం ఆవిష్కరణ..సాయంత్రం ముసుగు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణతో శివునిపల్లిలో మరోసారి రాజకీయం వేడెక్కింది. ఇన్‌చార్జ్ సర్పంచ్ విష్ణు ప్రత్యేక చొరవతో నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా గ్రామానికి చెందిన కొందరు నాయకులు ఎలాంటి అనుమతులు లేవంటూ గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. విష్ణుకు వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ విషయమై ఫిర్యాదు చేయగా గ్రామ పంచాయతీ అధికారులకు సదరు విగ్రహానికి ముసుగు వేయగా మరోసారి గ్రామంలో రాజకీయం వేడెక్కినట్లయింది. ఈ విషయమై ఈఓ శ్రీకాంత్‌ను వివరణ కోరగా డీఎల్‌పీఓ ఆదేశాల మేరకు విగ్రహానికి ముసుగువేయించామని, విగ్రహ ఏర్పాటుకు కలెక్టర్, రెవెన్యూ, పోలీసుశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.



విగ్రహదాతను సన్మానిస్తున్న సర్పంచ్

కాంగ్రెస్ 16వ వార్డు కమిటీ ఎన్నిక



జనగామ: కాంగ్రెస్ పార్టీ పట్టణ, అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడి ఆదేశాల మేరకు పట్టణ ఎన్నికల పరిశీలకుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ గాదెపాక రామచందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షుడిగా గాదెపాక ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా గూడెల్లి ఉపేందర్, బైరపాక యాకూబ్, మరాఠి బాలరాజు, గూడెల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల భాస్కర్, యూత్ అధ్యక్షులుగా గాదెపాక దిలీప్, ప్రధాన కార్యదర్శిగా నిడిగొం డ అనిల్, మహిళ అధ్యక్షురాలిగా చింతకింది అరుణ, ప్రధాన కార్యదర్శిగా కొంగ శ్యామల, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ముక్క శేఖర్, ప్రధాన కార్యదర్శిగా తాడూరి నరేష్, బీసీ సెల్ అధ్యక్షుడిగా చేగోటి బగ్గయ్య, మైనార్టీ అధ్యక్షుడిగా ఎండీ మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ జహంగీర్‌లను ఎన్నుకున్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బచ్చన్నపేట: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు భాగస్వాములు కావాలని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కోరారు. మంగళవారం మండలంలోని కట్కూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను సర్పంచ్ మూసిని సునీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, అధికారులను శాలువాలతో సన్మానించారు.

గ్రామ అభివృద్ధిలో జీపీ కార్మికుల పాత్ర కీలకం

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో పంచాయతీ కార్మికుల కృషి ఎంతో కీలకమైందని తాటికొండ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ఈనెల 31తో ముగుస్తుండగా మండలంలోని తాటికొండలో జీపీ కార్మికులు, సిబ్బందికి సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికులు, జీపీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధే చరిత్రలో నిలుస్తుంది

- అభివృద్ధిలో సర్పంచ్‌లదే ప్రధాన పాత్ర
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట: చేసిన అభివృద్ధి చరిత్రలో నిలుస్తుందని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర అని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయాశాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్‌లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి మాట్లాడారు. గ్రామాలు, తండాలు అభివృద్ధికి నోచుకుని దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమఫలాలు అందాయన్నారు. నిధులు ఉన్నా లేకున్నా అభివృద్ధి మాత్రం కుంటుపడలేదన్నారు. పదవీకాలం ముగిసిందని నిరుత్సాహ పడకుండా నిత్యం ప్రజల మధ్య ఉండి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలన్నారు. కాగా తొలిసారి అధికారిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీకోఆప్షన్ ఎండీ గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గాదె జోజిరెడ్డి, ఎంపీడీఓ ఎండీ ఖాజామొహినొద్దీన్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీఓ అరవింద్ చౌదరి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కల్యాణం మురళి, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



నర్మెట: సర్పంచ్‌లతో ఎమ్మెల్యే పల్లా

యోగా, వాకింగ్‌తో ఆరోగ్యం

జనగామ: ప్రతిరోజు మార్నింగ్ వాకింగ్, వ్యాయామం, యోగాతో ఆరోగ్యం మెరుగవుతుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బతుకమ్మకుంటలో బీఆర్‌ఎస్ శ్రేణులు, కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. వాకర్స్‌ను కలిసి బతుకమ్మకుంటలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, అవసరమైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, నాయకులు గజ్జెల నర్సిరెడ్డి, జూకంటి శ్రీశైలం, నీల యాదగిరి, తిప్పారపు విజయ్, ఉడుగుల నర్సింహులు, నారోజు రామేశ్వరాచారి ఉన్నారు.

జనగామ రూరల్: వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకం కింద ఉపకరణాలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ వద్ద అందజేశారు.

బచ్చన్నపేట: మండలంలోని లింగంపల్లి నుంచి పడమటికేశ్వాపూర్ గ్రామాల మధ్యన తెగిపోయిన కాల్వకు వెంటనే మరమ్మతు పనులు చేయించాలని కోరుతూ ఇరు గ్రామాల రైతులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు.

ఉద్యోగ ధర్మం పాటించాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు: ఉద్యోగులు వారి ఉద్యోగ ధర్మం పాటిస్తే ఎవరికి ఇబ్బందులు ఉండవని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధికి ఎన్నో పనులను మంజూరు చేశామని ఆ పనులు పూర్తి చేసినా ఎందుకు బిల్లులు మంజూరు చేయలేదన్నారు. సర్పంచ్‌లు చేసిన పనులను రికార్డు చేయించి బిల్లులు అందేలా చూడాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డికి సూచించారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సరస్వతి, డీటీ విమల, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏపీఓ మోహన్ రావు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. అలాగే చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి వచ్చే నిధులపై సమీక్ష నిర్వహించారు. అంతకుముందు అర్చకులు రవీందర్‌శర్మ, కృష్ణమాచార్యుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బట్రెంకల చెరువు సమీపంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి 30 గుంటల స్థలాన్ని సర్పంచ్ రాజ్‌కుమార్, సంతోషి కుటుంబ సభ్యుడు బాలయ్య జ్ఞాపకార్థం ప్రభుత్వానికి అందజేశారు. అందులో ఏర్పాటు చేసిన బాలయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలయ్య భార్య యాకమ్మ, కుమారుడు సర్పంచ్ రాజ్‌కుమార్, గాండ్ల వెంకటయ్య, వెంకట్రాంనర్సయ్య, కుమారస్వామి, గాండ్ల రాజు, మల్లయ్య, రవీందర్, సత్యప్రకాష్, శ్రీనివాస్‌లు ఉన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కడియం

బడికి ఎంత చేసినా తక్కువే..

జనగామ: విద్యా బుద్ధులు నేర్పి, జీవితంలో ఇతంటి స్థాయికి ఎదిగేలా చేసిన ప్రభుత్వ పాఠశాలలకు తనవంతు సహకారంగా ఎంత చేసినా తక్కువే అని ఎన్‌ఆర్‌ఐ, పూర్వ విద్యార్థి, ప్రముఖ గుండె వైద్య నిపుణుడు చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియా గౌట్ స్కూల్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఎన్‌ఆర్‌ఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తల్లి చొల్లేటి యశోద రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో 2023 వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏడుగురు విద్యార్థులకు రూ.50వేల నగదు బహుబతిని అందించారు. ఈ సందర్భంగా జనగామ మండల నోడల్ అధికారి వి.రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి డాక్టర్ రాజనరేందర్‌రెడ్డి నగదు పురస్కారాలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారన్నారు. రాజనరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో చదువు ఒక్కటే ప్రపంచాన్ని చుట్టి వచ్చేలా చేస్తుందన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఎన్‌ఆర్‌ఐ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, చొక్కయ్య, ఏ.నరసింహారెడ్డి, ఎండీ అఫ్సర్, ఎన్ కనకయ్య, భాను ప్రకాష్ రావు, మురళి, సిద్ధిరాములు, రవికుమార్, శ్రీనివాస్, అనిత, పద్మశ్రీ, పారిజాత పుష్పం, నాగరాణి, కిషన్, ఉమాదేవి పాల్గొన్నారు.



నగదు బహుమతి అందుకున్న విద్యార్థులతో ఎన్‌ఆర్‌ఐ రాజనరేందర్‌రెడ్డి

వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్‌కు ఎంపిక

జనగామ రూరల్: పట్టణానికి చెందిన ఐల శ్రీమహాలక్ష్మి వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్‌కు ఎంపికైందని కూచిపూడి డాన్స్ మాస్టర్ కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

జనగామ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

పౌర హక్కులపై అవగాహన కలిగిఉండాలి

బచ్చన్నపేట: సమాజంలో అందరూ సమానంగా అనుభవించాల్సిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. మంగళవారం గోపాల్‌నగర్ బేడబుడిగ జంగాల కాలనీలో నిర్వహించిన జాతీయ పౌరహక్కుల దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ పర్వతం మధుప్రసాద్, నయాబ్ తహసీల్దార్ ఖాసీమ్, ఎంఆర్‌ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం సివిల్ రైట్స్ డేను తహసీల్దార్ సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సుదర్శన్ పాల్గొని మాట్లాడారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు

జఫర్‌గఢ్: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బల్మూరి వెంకట్‌ను ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన నాయకులు హైదరాబాద్‌లో మర్యాపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఆలయానికి విగ్రహం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన నాయకుడు కోడూరి శివకుమార్ ఆలయానికి విగ్రహాన్ని అందించినట్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పద్మశాలీల ఆరాధ్య దైవమైన భక్త మార్కండేయ స్వామి ఆలయానికి కుమారస్వామి విగ్రహాన్ని ఆలయ పూజారి కుందారపు కృష్ణమూర్తికి అందించినట్లు చెప్పారు.

బెల్టుషాపులు బంద్ చేయాలని వినతి

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో విచ్చలవిడిగా వెలసిన బెల్టుషాపులు బంద్ చేయాలని గ్రామ యువకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండలో ఘనపురం సత్తెమ్మ, కొండం కొమురయ్య, నలిమెల బొందమ్మ ఇటీవల మృతిచెందారు. కాగా, మంగళవారం ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు రూ.15వేలు సాయం అందించారు.

మినీ మేడారం జాతర ప్రదర్శన

పాలకుర్తి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహణపై మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులకు జాతరపై అవగాహన కల్పించారు. నవీన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియామకం

దేవరుప్పుల: నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌కేవైసీ) జిల్లా సలహాదారుడిగా మండలంలోని కామారెడ్డి గూడేనికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ యూత్–స్పోర్ట్స్ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు భూమండ్ల కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై కొంగరి శ్రవణ్‌కుమార్ ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,తోటకూరి పాండు కృష్ణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హ్యూమన్ రైట్స్ అడ్వకసీ సొసైటీ..

పాలకుర్తి: పాలకుర్తి అండ్ హ్యూమన్ రైట్స్ అడ్వకసి సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన -2024 క్యాలెండర్‌ను మంగళవారం తహసీల్దార్ వెంకటేశం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వీరమల్ల సాంబశివరావు, జిల్లా అధ్యక్షుడు తాడెం కుమారస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

పాలకుర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సింగారపు రమేష్ అన్నారు. మంగళవారం ఐలమ్మ స్మారక భవనంలో సీఐటీయూ, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా సోమసత్యం, పనికర రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో రమేష్ మాట్లాడారు.

పౌష్టికాహారంపై అవగాహన

రఘునాథపల్లి: మండలంలోని శ్రీమన్నారాయణపురం అంగన్‌వాడీ కేంద్రం–2లో బాల్యారంబదశ, సంరక్షణ విద్యా దినోత్సవం పురష్కరించుకొని మంగళవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారం యొక్క ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం టీచర్ కుమ్మరికుంట్ల శోభ మాట్లాడారు.

సాదాసీదాగా మండల సభ

రఘునాథపల్లి: రఘునాథపల్లి మండల సభ గంటన్నరలో ముగిసింది. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సభలో మూడు, నాలుగు శాఖలపై చర్చించి మమ అనిపించారు. ఈ నెలాఖరుతో పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్‌లను ఎంపీపీ, అధికారులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. తహసీల్దార్ పురం యుగేందర్, ఎంపీడీఓ హాషీం, ఎస్సై రఘుపతి, ఏఈలు రాహుల్, లక్ష్మీపతి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభినందనీయం

జనగామ రూరల్: బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేసిన బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం అభినందనీయమని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేష్ అన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంకటేశ్వర్లు

పాలకుర్తి టౌన్: గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కమ్మగాని వెంకటేశ్వర్లును రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టడానికి హామీ ఇచ్చిన మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల హక్కులకు పోరాటం చేయాలి

జనగామ రూరల్: కార్మికుల హక్కులకు పోరాటాలు ఉధృతం చేయాలని సీఐటీయూ పట్టణం కన్వీనర్ సుంజు విజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రశాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

లింగాలఘణపురం: జనగామ– సూర్యాపేట రోడ్డులో వడిచర్ల సమీపంలో గుర్తు తెలియని వా హనం ఢీకొని వనపర్తి గ్రా మానికి చెందిన నక్క యాదగిరి (48) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నా యి... యాదగిరి జనగామ నుంచి వనపర్తికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వడిచర్ల పెట్రోల్ బంక్ ముందు వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల కొంరయ్యకు చెందిన ఎద్దు మంగళవారం గడ్డి మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఎస్–29 నంబర్ గల 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో రైతు కొంరయ్య రెండు ఎద్దులను లెంకపెట్టి మేపుతున్నాడు. ఒక ఎద్దు మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ 11కె.వీ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న కొరయ్య వెంటనే తీగలను కర్రతో కొట్టి లెంకగా ఉన్న మరో ఎద్దును విప్పాడు. ఎద్దు విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని, పరిహారం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు. సంఘటన స్థలానికి ఏడీ అనిల్‌కుమార్, లైన్‌మెన్ బ్రహ్మం, ఏఎల్‌ఎం ఉదయ్ వెళ్లి రైతుకు విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని చెప్పారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

దేవరుప్పుల: సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. మంత్రి కొండ సురేఖ, నియోజకవర్గ చాన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఉన్నారు.

సీఎంను కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్

బచ్చన్నపేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం చేతుల మీదుగా ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.